

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 11 జూలై 2024



## కాలుష్య నియంత్రణ మండలిని ప్రజలకు చేరువ చేయండి



**ప్రతి రోజు ప్రజలు తమ సమస్యలు తెలియచేసేందుకు రెండు గంటలు సమయం ఇవ్వాలి**

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు**

శతఘ్ని న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిని ప్రజలకు చేరువ చేయాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు మండలి అధికారులకు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ప్రజలు కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయాలకు వెళ్ళి తమ సమస్యలు తెలియచేసేందుకు, ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రతి రోజు రెండు గంటల పాటు నిర్దేశిత సమయాన్ని ప్రకటించాలని ఆదేశాలు ఇచ్చారు. బుధవారం మంగళగిరిలోని తన నివాసంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమావేశమయ్యారు. మండలి ప్రధాన కార్యాలయంతోపాటు రీజినల్, జోనల్ కార్యాలయాల్లోనూ ప్రజలు తమ సమస్యలు తెలియచేసేందుకు సమయం కేటాయించాలన్నారు. మండలి వెబ్ సైట్లో రాష్ట్రంలో వాయు, జల, శబ్ద కాలుష్యాల వివరాలను ప్రజలకు అవగాహన కలిగించే విధంగా పొందుపరచాలని స్పష్టం చేశారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 గం. నుంచి 5 గం. మధ్య ఫిర్యాదులు స్వీకరణ, సమస్యలు తెలుసుకొనేందుకు సమయం నిర్దేశిస్తామని మండలి సభ్య కార్యదర్శి శ్రీ బి.శ్రీధర్ తెలిపారు. ఈ సమావేశంలో మండలి అధికారులు శ్రీ ఎన్.వి.భాస్కర రావు, శ్రీ కె.శ్రీరామమూర్తి, శ్రీ పి.ప్రసాద రావు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో జూ పార్కుల అభివృద్ధి

*** పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన**

*** అరుదైన జంతువుల దిగుమతి, ప్రదర్శనపై దృష్టి**

*** కొత్త జూ పార్కుల ఏర్పాటుకు నివేదికలు రూపొందించండి**

*** జూ పార్కుల అభివృద్ధిలో కార్పొరేట్లను భాగస్వాముల్ని చేయండి**

*** కార్పొరేట్ సంస్థలను ఆకర్షించేందుకు ఉప ముఖ్యమంత్రితో తేనీటి సేవనం(టీ విత్ డిప్యూటీ సీఎం) కార్యక్రమం**

*** జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 14వ గవర్నింగ్ బాడీ సమావేశంలో ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీశాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్**





శతఘ్ని న్యూస్: రాష్ట్రంలో జంతు ప్రదర్శనశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు, రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం, తిరుపతిల్లో ఉన్న జూ పార్కులకు ఎక్కువ మంది పర్యటకులను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. రాష్ట్రంలో నూతన జంతు ప్రదర్శనశాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. బుధవారం మంగళగిరిలోని తన నివాసంలో జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గవర్నింగ్ బాడీ 14వ సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్రంలో ఉన్న జూ పార్కుల నిర్వహణ, ఆదాయ వ్యయాల వివరాలను శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అధికారులు వివరించారు. జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గౌరవ ఛైర్మన్ హోదాలో రాష్ట్రంలో జూ పార్కులు, పర్యావరణహిత పర్యాటక రంగ అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో జూ పార్కులను అభివృద్ధి చేయాలని, పర్యావరణహిత కార్యక్రమాలతో పర్యటకులను మరింత ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. జూ పార్కుల అభివృద్ధికి పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో నిధులు సమకూర్చడం, అరుదైన ఆకర్షణీయంగా ఉండే జంతువులను దిగుమతి చేసుకోవడం వంటి అంశాల మీద దృష్టి సారించాలని ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా వన్యప్రాణుల సందర్శనతో చక్కటి అనుభూతులు (వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియన్స్) కలిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. జూ పార్కుల అభివృద్ధిలో కార్పొరేట్లను భాగస్వాముల్ని చేయాలని, పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో జూ పార్కులకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పారిశ్రామికవేత్తలు వ్యక్తిగతంగా జంతువులను దత్తత తీసుకోవడం, అభివృద్ధికి దాతల సహకారం తీసుకోవడం వంటి కార్యచరణలు రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రమోట్ చేసేందుకు తిరుపతి, విశాఖ పర్యటనల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైతే పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను జంతు ప్రదర్శనశాలల అభివృద్ధిలో పాలుపంచుకొనేలా చేసేందుకు ఉపముఖ్యమంత్రితో తేనీటి సేవనం (టీ విత్ డిప్యూటీ సీఎం) అనే కార్యక్రమాన్ని రూపొందించాలని చెప్పారు.

రాష్ట్ర వ్యాప్తంగా కొత్త జంతు ప్రదర్శన శాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, జోన్ల వారిగా జూపార్కుల ఏర్పాటు అంశంపై నివేదిక రూపొందించాలన్నారు. పర్యాటకం, పర్యావరణహిత పర్యాటక అభివృద్ధికి సంబంధించిన నమూనాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని టూరిజం హబ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేద్దామని చెప్పారు. సమావేశంలో అటవీశాఖ పీసీసీఎఫ్ (హెచ్.ఓ.ఎఫ్.ఎఫ్.) శ్రీ చిరంజీవి చౌదరి, పర్యాటక శాఖ కమిషనర్ శ్రీ కె. కన్నబాబు, అటవీ శాఖ ఉన్నతాధికారులు శ్రీ ఎ.కె.నాయక్, డాక్టర్ శాంతిప్రియ పాండే, శ్రీ శరవణన్, డాక్టర్ ఎన్.నాగేశ్వరరావు, శ్రీ శ్రీకాంతనాథ రెడ్డి, శ్రీ సి.సెల్వం, శ్రీమతి మంగమ్మ, శ్రీమతి ఎన్.నాగరాణి, ఎస్వీ యూనివర్శిటీ వెటరినరీ డిపార్ట్మెంట్ డీన్ డాక్టర్ కె. వీరబ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వైసీపీని ప్రజలు సాగనంపారు



*** రామన్నగూడెం ప్రజా దర్బార్లో ఎమ్మెల్యే బొలిశెట్టి**

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, ఐదేళ్లపాటు ప్రజాస్వామ్యాన్ని తన ఇష్టారాజ్యంగా ఖూనీ చేసి గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేసిన జగన్ సర్కార్ ను ప్రజలు చరిత్రలో నిలిచిపోయే విధంగా సాగనంపారని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని రామన్నగూడెంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్లో ఆయన మాట్లాడారు. ల్యాండ్, శాండు, మైను, వైను అని తేడా లేకుండా అన్ని రకాలుగా రాష్ట్రాన్ని దోపిడీ చేసిన జగన్ సిగ్గు లేకుండా నెల రోజులకే కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం ఆ విమర్శల్లో జగన్ విశ్వసనీయత తెలుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి, నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు నచ్చే, మెచ్చే విధంగా పాలన ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని అడ్డదిడ్డంగా దోచుకున్న కొట్టును తాడేపల్లిగూడెం నియోజకవర్గం చరిత్రలో ఈ ప్రత్యర్థి చవిచూడని భారీ ఓటమిని రుచి చూపించిన ఘనత నియోజకవర్గ ప్రజలకు దక్కుతుందన్నారు. తనను నమ్మి ఓట్లు వేసిన నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానన్నారు. గత టిడిపి హయాంలో తాడేపల్లిగూడెం మండలాన్ని అభివృద్ధి చేసిన మాజీ జడ్పీ ఛైర్మన్ ముల్లపూడి బాపిరాజు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీల సహకారంతో ప్రజల అభీష్టం నెరవేరుస్తానన్నారు. ఈ సందర్భంగా గ్రామములో సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 11 జూలై 2024






## స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బత్తుల

శతఘ్ని న్యూస్: రాజానగరం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జరిగిన స్టూడెంట్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో రాజనగరం నియోజకవర్గం ఎండీఏ కూటమి జనసేన పార్టీ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొని పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు యూనిఫారం, బెల్ట్, షూస్, స్కూల్ బ్యాగ్స్ తో కూడిన స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేయడంజరిగింది. ఈ కార్యక్రమం వారి వెంట స్థానిక జనసేన-తెలుగుదేశం-బిజెపి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలల్లో స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేసిన బత్తుల






శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గంలోని సీతానగరం మండలంలో రాజంపేట వెదురుపల్లి, సీతానగరం, రఘుదేవపురం, కోరుకొండ మండలంలో కోరుకొండ గాదరాడ గ్రామాల్లో ఉన్న పాఠశాలలో నిర్వహించిన స్టూడెంట్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి పాల్గొనడం జరిగింది.

సీతానగరం మండలం, రఘుదేవపురం గ్రామంలో ఎన్.డి.ఏ కూటమి నాయకులతో కలిసి పర్యావరణాన్ని పరిరక్షించడానికి జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకి ఘన సన్మానం



శతఘ్ని న్యూస్: రాజమహేంద్రవరం, షెల్టన్ హోటల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేషనల్ రియల్ ఎస్టేట్ కౌన్సిల్(ఎన్.ఏ.ఆర్.ఈ.డి.సి.ఓ) వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు అతిరథ మహారధులతో కలిసి పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం ఎన్.డిఏ కూటమి జనసేన పార్టీ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. ఎన్.ఏ.ఆర్.ఈ.డి.సి.ఓ సభ్యుల ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజానగరం నియోజకవర్గం నుంచి 34,049 ఓట్ల అత్యధిక మెజార్టీతో ఘనవిజయం సాధించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణని ఘనంగా శాలువాతో సత్కరించింది. ఈ కార్యక్రమం వారి వెంట స్థానిక జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు , కార్యకర్తలు, ఎన్.ఏ.ఆర్.ఈ.డి.సి.ఓ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ సర్వసభ్య సమావేశం

శతఘ్ని న్యూస్: పోలవరం, దేవరపల్లిలో జరిగిన ఐటీసీ సర్వసభ్య సమావేశంలో రాజమండ్రి ఎంపీ శ్రీమతి పురందేశ్వరి, ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ కుమార్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు కలిసి పాల్గొన్నారు.



## భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

శతఘ్ని న్యూస్: తిరుపతిలో కూటమి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా బుధవారం 35, 42, 43, 44, 2, 3, 4, 12 వార్డ్ ల క్లస్టర్ ఇన్చార్జిలు, వార్డు అధ్యక్షులు, కూటమి ముఖ్య నేతలు కార్యకర్తలతో ఎమ్మెల్యే ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తిరుపతిలో భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో బాధింపబడ్డ వారికి అండగా ఉంటానని, గెలుపులో భాగస్వాములైన అందరికీ సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సంబంధిత క్లస్టర్ ఇన్చార్జిలు, వార్డు అధ్యక్షులు, కూటమి ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి: తిరుపతి అనూష




శతఘ్ని న్యూస్: విజయవాడ, కూటమి ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని ఓర్వలేని వైసిపి నాయకుల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండని జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష అన్నారు. ఈ రోజున కూటమి చెప్పిన విధంగానే ఉచిత ఇసుక విధానాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చింది. అది జీర్ణించుకోలేని వైసిపి నాయకులు సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాన్ని చేస్తున్నారు. పేదలకు ఉచిత ఇసుక అందిస్తున్నందుకు కూటమికి మరింత ప్రజాదరణ పెరిగిందని గమనించిన వైసిపి నాయకులు అనేక రకాలుగా సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం చేస్తున్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం లోడింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ చార్జీలు చెల్లించుకుని ఇసుక తీసుకు వెళ్ళమని క్లియర్ గా చెప్పినా కొంతమంది వైసీపీ నాయకులు ఈ ఉచిత ఇసుక విధానాన్ని తప్పు అని ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారు. మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టినట్లు మా కూటమి ప్రభుత్వం చేయదు. మీరు అధికారంలోకి రావడానికి గతంలో అనేక అబద్ధాలను ప్రజలకు చెప్పి అధికారంలోకి వచ్చినాక ఒక్కటి కూడా అమలు చేయలేని మీకు మా కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదు...? మా కూటమి ప్రజలకు చెప్పినవి చెప్పినట్టే అమలుపరిస్తున్న విషయాన్ని గుర్తుంచుకోండి. మీరు 2000 నుంచి పెన్షన్ 3000 పెంచడానికి ఐదు సంవత్సరాలు కాలం పట్టింది కానీ మా కూటమి ప్రభుత్వం వచ్చిన నెల రోజుల వ్యవధిలోనే 3000 నుంచి 4000 చేసి పెన్షన్ లబ్ధిదారులకు అందజేసిన విషయం గుర్తుంచుకోండని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి ఆయాజ్, పసుపులేటి నాగకృష్ణ, తంగా రవి, దాసి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 11 జూలై 2024





## కాకాణి అండదండలతో ప్రభుత్వ భూములు స్వాహా: బొబ్బేపల్లి సురేష్



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరులో బుధవారం మండల రెవెన్యూ అధికారికి సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ఐదేళ్ల పాలనలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అండదండలతో ముత్తుకూరు మండలంలో రెవెన్యూ, పంచాయతీ భూములను, స్థలాలను వైసీపీ నాయకులు ఆక్రమించి భోగాలను అనుభవిస్తూ పంచాయతీలకు, గండ్లు పడే విధంగా పంచాయతీ ఆస్తులని స్వాహా చేసి ఉన్నారు. ఈ విషయంపై సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారికి వింత పత్రం రూపంలో ఏదైతే ముత్తుకూరు మండలంలోని రూ.కోట్ల రూపాయల విలువ చేసే భూములను ఆక్రమించి అనుభవిస్తున్నారు. వాటిని యధావిధిగా మండల రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలి. ప్రభుత్వ భూములను, రెవిన్యూ, పంచాయతీలను కాపాడాలని వినతి పత్రం రూపంలో ఎన్డీఏ కూటమిలో భాగంగా ఈరోజు ఇవ్వడం జరిగింది. దానికి పూర్తిస్థాయిలో స్పందించి మండల రెవెన్యూ అధికారి వీటి పైన త్వరితగతిన ఎక్కడెక్కడ పంచాయతీ భూములు, రెవిన్యూ స్థలాలు ఉన్నాయో వాటిని కూడా వెరిఫై చేసి కంచెలు వేసి బోర్డులు పెడతామని చెప్పి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమినేని వాణి భవాని, ముత్తుకూరు మండల సీనియర్ నాయకుల రహీం, అశోక్, మస్తానయ్య, కిషోర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయానికి కుర్చీలు విరాళమిచ్చిన డా.కందుల



శతఘ్ని న్యూస్: విశాఖపట్నం, నగరంలోని 33వ వార్డు గౌరీసేవా సంఘం ఆధ్వర్యంలోని శ్రీ వెంకట గౌరీశంకర్ గ్రంధాలయానికి దక్షిణ నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్. కందుల నాగరాజు 25 కుర్చీలను విరాళంగా ఇచ్చారు. 2022 – 23 సంవత్సరంలో జరిగిన శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవంలో అప్పటి సంఘ ప్రెసిడెంట్ భీశెట్టి శ్రీను, సెక్రటరీ శరగడం మోహనరావు, ఇప్పటి పాలకవర్గం కమిటీ మెంబర్ దొడ్డి రాంబాబు, సభ్యుడు కాండ్రేగుల రాము తదితరుల సమక్షంలో హామీ ఇచ్చిన మాట ప్రకారం, ఈరోజు ఈ విరాళం ఇచ్చానని డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల నళినీ దేవి విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన యువనాయకులు కందుల కేదార్ నాథ్, కందుల బదరీనాథ్, మద్ది రాజశేఖర్, కుమారి, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నిఖిల్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బోడపాటి శివదత్



శతఘ్ని న్యూస్: పాయకరావుపేట, హోంమంత్రి శ్రీమతి వంగలపూడి అనిత తనయుడు నిఖిల్ బాబుకి బుధవారం పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## కార్మికుల కు 26 వేల కనీసం వేతనం పెంచాలి



శతఘ్ని న్యూస్: సాలూరు, కార్మికులకు నష్టం కలిగించే ఎటువంటి లేబర్ కోడ్ అమలు చేయరాదని సిఐటియు కార్యదర్శి ఎన్.వై నాయుడు సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ తాసిల్దార్ కార్యాలయంకు చేరుకొని ధర్నాను చేపట్టారు. అనంతరం డిప్యూటీ ఎమ్మార్వోకు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో కార్మికవర్గానికి నష్టం చేసే చట్టాలను ఏర్పాటు చేయరాదని అటువంటివి ఉన్న వెంటనే రద్దు చేయాలని అన్నారు. స్కిం వర్కర్ గా ఉన్న అంగనవాడిలో ఆశ, సిహెచ్ డబ్ల్యు, మధ్యాహ్న భోజనం పథకం, వాళ్ళందర్నీ వర్కర్ల గుర్తించి నిధులను పెంచాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు, పబ్లిక్ టాయిలెట్ వర్కర్స్, మున్సిపల్ స్వీపర్స్, బకాయి జీతాలను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. సాలూరు పురపాలక సంఘం కాంట్రాక్ట్ వర్కర్స్ కు బకాయి జీతాలు మరియు ప్రస్తుత జీతాలను జూలై 13వ తేదీ లోపు చెల్లించాలని కోరారు. కార్మికులందరికీ కనీస జీతం 26 వేల రూపాయలను చెల్లించాలి అని డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయం చేయకపోతే నిరాహార దీక్ష సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు నాయకులు శశికళ, సెక్టార్ నాయకులు నారాయణమ్మ, పుష్ప, మరియమ్మ, సుజాత, ఆశా వర్కర్ల సంఘం నాయకులు రాజేశ్వరి, లక్ష్మి, సిహెచ్ డబ్ల్యు నాయకులు రమణమ్మ, పబ్లిక్ సులభ్ కాంప్లెక్స్ లైవ్ యూనియన్ నాయకులు సామయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాముడు, శంకర్రావు, స్కూల్ స్వీపర్ల యూనియన్ నాయకులు రంగు ముద్రి, లక్ష్మి, హేమలత, అబద్ధం, గిరిజన సంఘం నాయకులు సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి కూటమి నేతలు



శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, రాయచోటి, నూతనంగా భాద్యతలు చేపట్టిన కలెక్టర్ చమకూరి శ్రీధర్ మరియు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ లను కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఎన్డీయే కూటమి నేతలు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిస్కారం కోసం పలు అంశాలపై వారి దృష్టికి తీసుకెళ్లి సుదీర్ఘంగా చర్చించారు. వారు సానుకూలంగా స్పందించి మేజర్ సమస్యలను గుర్తించి తక్షణమే పరిస్కారం అయ్యేలా కృషి చేస్తామని అదేవిధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం నుంచి వెలువడే ప్రతి సంక్షేమ పథకాలు ద్వారా నిరంతరం అలసత్వం లేకుండా ప్రజాభివృద్ధి కోసం జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ ఫలాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత జనసేన ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, తంబల్లపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పరిశీలకులు మల్లికార్జున నాయుడు, మదనపల్లె జనసేన నాయకులు అశోక్, బీజేపీ నేత రమణగౌడ, సీనియర్ నేత ఎం వెంకటరమణ, జనసేనతెలుగుదేశం బీసీ నేత గంతల చెన్నకృష్ణ, జనసేన యువనేత సలీమ్, రెడ్డిశేకర్ ఎన్డీయే కూటమి శ్రేణులు జనసైనికులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాల బహుకరణ




శతఘ్ని న్యూస్: పుంగనూరు మండల పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని ఏతూరు, సుగలిమిట్ట పంచాయితీ కార్యదర్శులకు అందచేయడం జరిగింది. అలాగే పంచయితీలలో నెలకొన్న సమస్యలు వివరించి త్వరగా పరిష్కరించాలని కార్యదర్శులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు విరుపాక్ష, చిత్తూరు జిల్లా ప్రోగ్రామ్స్ సెక్రటరీ చైతన్య రాయల్, రూరల్ ప్రధాన కార్యదర్శి హరీ నాయక్, కార్యదర్శులు బాలాజీ నాయక్, చంద్ర, మని నాయక్, పవన్ నాయక్, కేవీ రమణ, శీన, హరీష్, గంగాధర్, రెడ్డి, సునీల్ లు పాల్గొన్నారు.

## అల్పాహార విందుకు హాజరైన శ్రీమతి పెండ్యాల శ్రీలత



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మతో కలిసి జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ శ్రీమతి పెండ్యాల శ్రీలత పాల్గొనడం జరిగింది.

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 11 జూలై 2024




# గురుకుల పాఠశాలను సందర్శించిన గునుకుల కిషోర్



శతఘ్ని న్యూస్: కోవూరు నియోజకవర్గం, చంద్రశేఖరపురం, గురుకుల పాఠశాలల్లో పీజీటీ, టీజీటీ ఉద్యోగులను ప్రభుత్వం శాశ్వత సిబ్బందిగా నియమించింది. అయితే వారు పూర్తిగా హిందీ మాట్లాడేవారు కావడంతో గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు హిందీ రాకపోవడంతో వారు ఏం బోధిస్తున్నారో పిల్లలకు అర్థం కావడం లేదు. పాఠ్య అంశాలు ఆంగ్లంలో చదివి బోధించాలి. కానీ వారు హిందీలో బోధించడం వలన పిల్లలు వాటిని అర్థం చేసుకోలేకున్నారు. తమ గిరిజన పిల్లలు ఆంగ్లంలో మాట్లాడుతుంటే చూడాలని ఉంది అని తల్లిదండ్రులు చెప్పారని, అయితే వారికి నిరాశే మిగిలిందని గునుకుల కిషోర్ అన్నారు. పిల్లల తల్లితండ్రుల కోరిక మేరకు, పాఠశాలను సందర్శించడానికి వెళ్తే అక్కడ బోధన సమస్యతో పాటు అనేక సమస్యలు దర్శనమిచ్చాయి, ముఖ్యంగా మౌలిక సదుపాయాల కొరత ఎక్కువగా ఉంది. పాఠశాల సమస్యలపై తల్లిదండ్రులు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోకపోవడంతో కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను బయటి పాఠశాలలకు పంపుతున్నారు. ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు 480 సీట్లు ఉన్నప్పటికీ, వాటిలో 450 మాత్రమే భర్తీ అయ్యాయి, అయితే 14 సెక్షన్ల నిర్వహణకు కేవలం 11 మంది ఉపాధ్యాయులను కేటాయించడం వలన విద్యార్థులకు చదువులో నాణ్యత దెబ్బతింటోంది. పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం గురుకుల విద్యాలయాల్లో మెరిట్ టీచర్లను నియమించినా.. నియామకాలు పూర్తి కాకపోవడంతో కనీస ఉపాధ్యాయులు, సిబ్బంది లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. పాఠశాల ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా నేటికీ చిన్నారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలో విద్యార్థుల వివరాలు నమోదు చేసేందుకు అవసరమైన కంప్యూటర్లు లేకపోవడంతో పరిపాలనా దక్షత కుంటుపడుతోంది. అదనంగా, వైఫై లాంటి పరికరాల కొరత కారణంగా, ఉపాధ్యాయులు సీ.బి.ఎస్.ఈ సిలబస్‌ను సమర్థవంతంగా బోధించడానికి అవసరమైన ఆన్‌లైన్ వనరులను వినియోగించలేకున్నారు. ఇలాంటి మౌలిక సదుపాయాల లోపాల వల్ల ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించలేకున్నారు. ఉన్న పది, పదకొండు మంది సిబ్బంది అటు డాక్యుమెంటేషన్ పనులను మరియు ఇటు బోధనా విధులను, రెండింటినీ నిర్వహించలేక అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. డాక్యుమెంటేషన్ సంబంధిత పనుల కోసం బోధనేతర సిబ్బందిని వెంటనే నియమించాలి. పాఠశాలలో సహాయక సిబ్బంది కూడా లేకపోవడంతో పాఠశాల నిర్వహణ చాలా కష్టంగా మారిపోయింది. కొన్ని తరగతి గదుల తలుపులు పగిలి ఉన్నాయి, మరుగుదొడ్లు ఇబ్బందికర స్థితిలో ఉన్నాయి. పాఠశాల కార్యాలయం ప్రారంభించలేదు. కొత్తగా ఏర్పాటు చేసిన భోజనశాల కూడా ప్రారంభించలేదు, దీంతో పిల్లలు ఆరుబయటే భోజనం చేయాల్సి వస్తోంది. సి.బి.ఎస్.ఈ సిలబస్‌ను అమలు చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తే, తద్వారా పేద పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్ది ఉన్నత స్థానాల్లో నిలబెడతాం. ఉన్నత విద్యా సామర్థ్యం ఉన్న పేద పిల్లల పురోగతికి తోడ్పడటానికి మరియు వారు మంచి స్థాయికి రావడానికి మేము కృషి చేస్తాం, తమ దగ్గర చదివిన పూర్వ విద్యార్థులు రాకెట్ సైన్స్ సెంటర్ల నుండి బృందాలను సందర్శించి, ప్రచారాలను నిర్వహించి, ప్రస్తుత విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తామని దూరప్రాంతాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు చెప్పడం హర్షణీయం అని గునుకుల కిషోర్ అన్నారు. ఉన్నత విద్యార్హత కలిగిన గురుకుల సిబ్బంది కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.వారు బయట ఊర్ల నుండి రావడంతో, వారికి సరైన వసతులు లేక చిన్న చిన్న షేరింగ్ గదులలో నివసిస్తున్నారు. భాషా ఇబ్బందులతో బాధపడుతున్న పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ఉపాధ్యాయుల నియామకం జరిగేందుకు జనసేన పార్టీ తరపున కృషి చేస్తామని తెలపడం జరిగింది. పాఠశాల ప్రారంభం అయ్యి కేవలం ఒక నెల రోజులు మాత్రమే అయినందున, వ్యవస్థాగతమైన మార్పులు చేసి విద్యార్థుల పురోగతిని సాధించేందుకు అందరూ సహకరించాలని, తొందరపడి నిర్ణయాలు తీసుకొని తల్లిదండ్రులు గురుకుల పాఠశాల నుంచి టీసీలు తీసుకోవద్దని మనవి చేసుకోవడం జరిగిందని, ఈ సమస్యలన్నింటినీ డీఈవో దృష్టికి, కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా వారి సమస్యలను తీర్చి మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తాం అని గునుకుల కిషోర్ అన్నారు. గడిచిన 5 సంవత్సరాలలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గురుకుల పాఠశాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఉన్నత విద్యను అందించాలనే పవన్ కళ్యాణ్ ఆశయానికి అనుగుణంగా వీటి అభివృద్ధికి అన్ని విధాల పాటుపడతామని గునుకుల కిషోర్ తెలిపారు.

# ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది: ఎరుకుల పార్వతి



శతఘ్ని న్యూస్: ఆలూరు, రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని జనసేన ఎరుకుల పార్వతి అన్నారు. అంతే కాకుండా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రతి జిల్లాపై ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి ఉందని ప్రతి ఒక్క జిల్లా ప్రతి ఒక్క నియోజకవర్గం పూర్తి సమాచారం పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రతి ఒక్క జిల్లా నాయకులతో సమావేశాలు నిర్వహించబోతున్నారని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ మీ స్థాయిని మీరే తగ్గించుకున్న వాళ్ళు అవుతారని రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, మనం పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని ఇది డిమాండ్ కాదని రిక్వెస్ట్ అని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం జనసేన ఎరుకుల పార్వతి అన్నారు.

# మర్రిపాడు మండల కేంద్రంలో ఘనంగా ఆనం జన్మదిన వేడుకలు



శతఘ్ని న్యూస్:మర్రిపాడు మండలం, తెలుగుదేశం పార్టీ యువనేతలు డికే శ్రీనివాసులు నాయుడు, ముప్పాళ్ళ వెంకట చౌదరి, మాలపాటి వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జన్మదిన సందర్భంగా బాణాసంచా కాల్చి భారీ కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండలం జనసేన పార్టీ అధ్యక్షురాలు ప్రమీలా ఓరుగంటి మర్రిపాడు ఉప సర్పంచి చెన్నయ్య నాయుడు మురళి మాజీ సర్పంచ్ లు మానం వెంకటేశ్వర్లు కన్నెమరకల వెంగయ్య నరేష్ ఎండికట్ల హుస్సేన్ రాటకోంట రమేష్ కన్నెమరకల నర్సింహులు వెంకటయ్య, జనసేన నాయకులు చిన్నా జనసేన పాల్గొన్నారు.



# మంత్రి శ్రీమతి గుమ్మడి సంధ్యారాణికి జనసేన వినతి



శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు నియోజకవర్గం, పెదబయలు మండలం, వనబంగి పంచాయతీ గిరిజన శాఖ మంత్రి శ్రీమతి గుమ్మడి సంధ్యరాణి పాడేరు గిరిజన మన్య ప్రాంత పర్యటన సందర్భంగా బుధవారం వనబంగి గ్రామనికి సంబంధించిన పలు సమస్యలను గిరిజన శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. స్వయంగా జనసేన పార్టీ మండల యువనాయకులు జాగరపు పవన్ కుమార్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గిరిజన శాఖ మంత్రి వర్యులతో వనబంగి గ్రామ సమస్యల కోసం వివరిస్తూ మా వనబంగి గ్రామానికి సంబంధించి నేటికీ 10సంవత్సరాలు గడిచిన గ్రామానికి సరిపడా విధ్యార్థులున్నా కూడా కనీసం పాఠశాల సౌకర్యం లేదని, ఇప్పటివరకు అధికారులును సంప్రదించినా కూడా వారు సందర్శనకైతే వస్తున్నారని కానీ కొన్నేళ్ల క్రితం పాఠశాల భవనం మంజూరైనా కూడా అర్ధాంతరంగా స్లాబ్ లెవెల్ వరకు నిర్మాణం చేసి మిగతా నిర్మాణం నిర్లక్ష్యంగా వదిలేశారనీ, అధికారులని ఇదేంటి మధ్యలోనే ఆపేసారని గ్రామస్తుల ప్రశ్నించినా సమాధానం లేదని తెలియజేయడం జరిగింది. విద్యార్థులు గ్రామంలో తాత్కాలికంగా పాఠశాల ఏర్పాటు చేసుకుని అందులో చదువుకోవాల్సిన పరిస్థితి వస్తుందని గ్రామ ప్రజల ఆవేదన చెందుతున్నారని, అర్ధాంతరంగా నిలిపివేసిన పాఠశాలను పరిశీలించి పూర్తిగా నిర్మిస్తారని కోరుచున్నామని తెలియజేయడం జరిగింది ఇందుకు గిరిజన మంత్రి సానుకూలంగా స్పందించారని జాగరపు పవన్ కుమార్ తెలియజేశారు.

# చొక్కర సందీప్ కుటుంబానికి పరామర్శ



శతఘ్ని న్యూస్: వజ్రపుకొత్తూరు మండలం, గుణుపల్లి గ్రామం జనసేన ఆక్టివ్ జనసేన మెంబర్ అయిన చొక్కర సందీప్ గుండె నొప్పితో అకాలమరణం చెందడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మరియు జనసైనికులు తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టి ఉదయ్, పుక్కళ్ళ ఉమామహేష్ (శంకర్), నాగరాజు చెన్నూరు, శివ సూరాడ, పొట్టి కృష్ణారావు, భూపతి జోగి, మరియు గునుపల్లి గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV

గురువారం, 11 జూలై 2024

# త్రాగునీరు సక్రమంగా అందించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్






శతఘ్ని న్యూస్: నరసాపురం, మొగల్తూరు మండలంలో మొగల్తూరు రామన్నపాలెం, చేరేపాలెం, కొత్తపాలెం గ్రామాల ప్రజలకు త్రాగునీరు సక్రమంగా అందించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. బుధవారం మొగల్తూరు గ్రామంలో సిపిడబ్ల్యూ పథకంలో నిర్వహిస్తున్న మంచినీటి చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు మంచినీరు సక్రమంగా అందించేందుకు తగిన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. నాలుగు గ్రామాలలో త్రాగునీరు సాగునీరు వంటి సమస్యలు రాకుండా ముందస్తుగా అధికారులతో ప్రణాళిక రూపొందించి అమలుపరిచేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. మొగల్తూరు మెయిన్ పంట కాలవ పక్షాలనా పనులు తమ సొంత నిధులు మంజూరు చేసి రైతుల కొరకు అభివృద్ధి చేస్తున్నట్లు గుర్తు చేశారు. గత టిడిపి ప్రభుత్వం పరిపాలనలో మంజూరైన సిపిడబ్ల్యూ పథకం అమలుతీరు సక్రమంగా ప్రస్తుతం జరిగేలా చూస్తానని వెల్లడించారు. రానున్న కాలంలో నాలుగు గ్రామాల ప్రజలకు మంచినీరు అందించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు తగిన పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. మొగల్తూరు గ్రామంలో దీర్ఘకాలికంగా నెలకొని ఉన్న కొనైకోడు పక్షాలన చేసేందుకు కృషి చేస్తానని నాయకర్ తెలిపారు. అనంతరం మొగల్తూరు గ్రామంలో 216 జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ పర్యవేక్షణలో జరుగుతున్న బిటి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక ఎన్ డి ఏ కూటమి నాయకులు ఎమ్మెల్యే నాయకర్ దృష్టికి తీసుకుని రాగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి బీటి రోడ్డు నిర్మాణ సమస్య ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తానని తెలిపారు. గ్రామాలలో సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే నరసాపురంలో గల తన కార్యాలయమునకు వచ్చి చెప్పినట్లయితే వెంటనే పరిష్కార మార్గం చూపిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారానికి తమ కార్యాలయంలో ఫిర్యాదుదారులు ఎప్పటికప్పుడు చేసుకునే అవకాశం ఉందని అండ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు స్థానిక గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు ఆర్డబ్ల్యు అధికారులు నరసాపురం నియోజకవర్గ జనసేన–టిడిపి–బిజెపి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం, సారవ గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో రూపాయలు 1కోటి 47 లక్షలతో క్లాస్ రూమ్ మరియు సారవ–పెదలంక రూపాయలు 4 కోట్ల 35 లక్షలతో రోడ్డు మరియు సారవ ఇంటర్నేషనల్ సిసి రోడ్ 70 లక్షలతో ప్రారంభోత్సవం మరియు పలు అభివృద్ధి, శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్న నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, ఆకన చంద్రశేఖర్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, బందెల రవింద్ర, కైల సతీష్ లావణ్య, నిప్పులేటి తారకరామారావు, ఒడుగు ఏసుబాబు, గన్నాబత్తుల ప్రసాదు, బల్ల నరేష్ మరియు నరసాపురం నియోజకవర్గ జనసేన–టిడిపి–బిజెపి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎనుముల అనంతయ్యకు ఘన నివాళులర్పించిన వడ్రాణం మార్కండేయ బాబు



శతఘ్ని న్యూస్: గుంటూరు, జనసైనికుడు స్వర్గీయ ఎనుముల అనంతయ్య దశదినం సందర్భంగా బుధవారం ఉదయం వట్టిచెరుకూరు మండలంలోని ముట్లూరు గ్రామంలోని వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను మార్కండేయ బాబు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య, గుంటూరు జిల్లా కార్యదర్శి దేగల లక్ష్మణ్, గుంటూరు పట్టణ ఉపాధ్యక్షులు చింతా రేణుకా రాజు, స్థానిక జనసేన పార్టీ సీనియర్ నాయకుడు పత్తి పాపారావు, మండల అధ్యక్షులు భావన్నారాయణ, మండల కార్యదర్శులు గంగిశెట్టి వెంకట్, అల్లం దశరధ్, గ్రామ అధ్యక్షులు కోటికం వెంకటేశ్వరరావు, గేరా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్ఫార్మర్ ఆవిష్కరించిన బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: నర్సాపురం నియోజకవర్గం వేములదీవి వెస్ట్ లో 9.65 లక్షలతో నూతన కరెంట్ ట్రాన్స్ఫార్మ్ ఆవిష్కరణ చేసిన నరసాపురం నియోజకవర్గం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, బొక్క రాధాకృష్ణ, మైలాబత్తుల సోని, బందెల రవింద్ర, ఒడుగు ఏసుబాబు, వాతడి ఉమ మరియు నరసాపురం నియోజకవర్గ జనసేన–టిడిపి–బిజెపి నాయకులు జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహరాజుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: నర్సాపురం పట్టణం 29వ వార్డుకు చెందిన ఎన్. నరసింహరాజు మరణించారు. నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నరసింహారాజు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యలను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన–టిడిపి–బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## నూతన ఎస్సై రాజశేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ములకలపల్లి జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండల పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాజశేఖర్ ని జనసేన పార్టీ తరఫున మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన ములకలపల్లి మండల జనసేన పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు గరికే రాంబాబు, ములకలపల్లి మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్, ఉపాధ్యక్షుడు పొడిచేటి చెన్నారావు, ప్రధాన కార్యదర్శి గొల్లా వీరభద్రం, ములకలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపగాని సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 11 జూలై 2024


## లింగోలు పండు ఆధ్వర్యంలో మండల సమావేశం

శతఘ్ని న్యూస్: అమలాపురం నియోజకవర్గం, అమలాపురం రూరల్ మండల అధ్యక్షులు లింగోలు పండు ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని 22 గ్రామాల నుంచి జనసేన ప్రతినిధులు, నాయకులు, జన సైనికులు, వీర మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గున్నారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విజయం పట్ల, జనసేన పార్టీ 100% విజయం పట్ల ప్రతీ ఒక్కరూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో పార్టీ బలోపేతం కోసం అలాగే భవిష్యత్ కార్యచరణ కోసం కొన్ని తీర్మానాలు చేయడం జరిగింది.
తీర్మానాలు :-

1. ప్రతీ గ్రామంలో జనసేన పార్టీ స్తూపాన్ని ఆవిష్కరించటం.
2. నామినేటెడ్ పదవుల విషయంలో కావచ్చు, స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కావచ్చు మండల పరిధిలో సభ్యులందరూ ఏకాభిప్రాయంతో ముందుకు వెళ్లేలా నిర్ణయం.
3. అమలాపురం నియోజకవర్గ ఇంచార్జిని త్వరలో నియమించేలా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్ళుటకు నిర్ణయం.

ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అమలాపురం నియోజకవర్గ జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.





## మోద గ్రామంలో జనసేన నాయకుల ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: పెనుకొండ, పరిగి మండలం, మోదపంచాయతీ మోద గ్రామంలో జనసేన పార్టీ నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ బలోపేతం, గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేద్దామని తద్వారా గ్రామ స్వరాజ్యాన్ని సాధిద్దామని, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించి భావితరానికి బాటలు వేద్దామని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేద్దాం. కూటమి ధర్మాన్ని పాటిద్దాం. ప్రజల కోసం రాజకీయాల్లో మనం ఐక్యత చాటుదాం భావితరాలకు ఆదర్శంగా నిలుద్దామని అన్నారు.

## మన వార్డు-మన భద్రత



శతఘ్ని న్యూస్: కొవ్వూరు టౌన్ రెండవ వార్డ్ అభ్యాస స్కూల్ రోడ్డు నందు రోడ్డుప్రక్కన చెత్తాచెదారులతో పేరుకుపోయిన చెట్లు చేదారాలు జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ అధ్యక్షులు దేగల రాము ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో మన వార్డు మన భద్రత కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ అధ్యక్షులు దేగల రాము, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గంగుమళ్ళ స్వామి, జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ నాయకులు పోలిశెట్టి శివ పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాలు ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




శతఘ్ని న్యూస్: పోలవరం, ఇచ్చిన మాటకు కట్టుబడి, ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని సుమారు 43 సంవత్సరాల నుండి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ఉన్న కలను ఏజెన్సీ టైగర్ కరాటం రాంబాబు, చిర్రి బాలరాజు ఇచ్చిన మాటను, పోలవరం ఎమ్మెల్యే అయ్యిన వెంటనే మొదటి సారిగా కొయ్యలగూడెం మండలం, గంగవరం గ్రామానికి వచ్చి బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన మాట ప్రకారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఎస్సీ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. మొదటిసారి ఎమ్మెల్యే అయ్యి తమ గ్రామానికి విచేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి గ్రామ పెద్దలు, ఎన్.డి.ఏ కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, కార్యదర్శి గడ్డమనుగు రవి, కొయ్యలగూడెం జనసేన ప్రెసిడెంట్ తోట రవి, జడ్పీటీసీ శ్రీలత, బల్లె కుటుంబ సభ్యులు, ఎండిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున్న పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ కనకవల్లీ సమేత నరసింహా స్వామి ప్రత్యేకపూజలు

శతఘ్ని న్యూస్: పోలవరం, శ్రీశ్రీశ్రీ కనకవల్లీ సమేత నరసింహా స్వామిగా ఐ.ఎస్ జగన్నాధం కొండలో కొలువై ఉన్న స్వామి వారికి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఏలూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, కార్యదర్శి గడ్డమనుగు రవి, గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జి సువర్ణ రాజు మరియు ఆలయ కమిటీ, కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి, ఎన్.డీ.ఏ కూటమి నాయకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.



## ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ సత్య సాయి డ్రింకింగ్ వాటర్ సప్లై ఎంప్లాయిస్ యూనియన్

శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గం, శ్రీ సత్య సాయి డ్రింకింగ్ వాటర్ సప్లై ఎంప్లాయిస్ యూనియన్ వారు బుధవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాతరుపు నిలబడి మా బ్రతుకులు ముందుకు సాగేలా చేశారని ధన్యవాదములు తెలిపారు. మీ పాలనలో పోలవరం నియోజకవర్గం ప్రజలు ఇంకా అభివృద్ధి చెందాలని మరియు మా ఎంప్లాయిస్ యూనియన్ తరుపున కొన్ని సమస్య ఉన్నాయని వాటిని కూడా మీరు పరిష్కరించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని కోరడం జరిగింది.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 11 జూలై 2024







## ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్డి అప్పలనాయుడు

శతఘ్ని న్యూస్: ఏలూరు ఎంపీగా భారీ మెజారిటీతో గెలిచి పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొదటిసారిగా ఏలూరుకు విచ్చేసిన ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ని బుధవారం శాంతినగర్ లో జిల్లా ఎంపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఎన్నికల కన్వీనర్ రాఘవయ్య చౌదరి, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, మీడియా ఇంచార్జ్ జనసేన రవి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి అప్పల నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన సచివాలయ సిబ్బంది


శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గంలోని పలు డివిజన్లకు చెందిన సచివాలయ సిబ్బంది బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏలూరులో ఎన్డీఏ కూటమి విజయానికి ఎంతో కృషి చేసిన జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని కలిసిన దాసరి రాజు



శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ సభ్యులు మరియు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని ఇచ్చాపురం జనసేన ఇన్చార్జి దాసరి రాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. అలాగే ఇచ్చాపురం నియోజకవర్గంలో మున్సిపాలిటీలో గల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అంతే కాకుండా ప్రధాన సమస్య అయిన కొళిగాం రైల్వే అండర్ పాసెజ్ సమస్యను పరిష్కరించాలని దాసరి రాజు కోరడం జరిగింది. దీని పట్ల రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించారని తెలిపారు.


| నిత్యావసరం | బహిరంగ మార్కెట్ ధర | రైతుబజార్లలో అమ్మే ధర |
|---|---|---|
| కందిపప్పు | 181.00 | 160.00 |
| బియ్యం(స్టీమ్డ్) | 55.85 | 49.00 |
| బియ్యం | 52.40 | 48.00 |


## పిడుగు హరిప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గుంతకల్ జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నందు జనసేన పార్టీ తరఫున శాసనమండలి సభ్యులుగా నూతనంగా ఎన్నికైన పిడుగు హరిప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ మైనారిటీ నాయకులు పి.ఫిరోజ్ ఖాన్ సోయల్ దరాజ్ బాషా. జనసేన పార్టీ గుంతకల్ నియోజకవర్గం కష్టపడి పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ హరి ప్రసాద్ అన్నారు.



## జగన్ హయాంలో నీటి పారుదల శాఖ 20 ఏళ్లు వెనక్కి: మంత్రి నిమ్మల

శతఘ్ని న్యూస్: ఉండవల్లి: వ్యవసాయం, రైతులను కాపాడుకోవడం తమ ప్రభుత్వ లక్ష్యమని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. బుధవారం ఆయన ప్రకాశం బ్యారేజ్ నుంచి కృష్ణా పశ్చిమ డెల్టాకు సాగు, తాగునీటిని విడుదల చేశారు.

గుంటూరు జిల్లా ఉండవల్లి వద్ద డెల్టా ప్రధాన రెగ్యులేటర్ వద్ద కృష్ణమ్మకు పూజలు చేశారు. అనంతరం రెగ్యులేటర్ గేట్లు తెరిచి 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. జగన్ హయాంలో ఇరిగేషన్ శాఖ 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. పట్టిసీమను వట్టిసీమన్న జగన్.. రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో సాగునీటికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఒకే రోజు 4 ఎత్తిపోతల పథకాలు ప్రారంభించామన్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి తూర్పు, పశ్చిమ డెల్టాలకు నీటిని విడుదల చేసినట్లు వివరించారు.

చింతలపూడి ప్రాజెక్టును వైకాపా నాయకులు నిర్లక్ష్యం చేశారని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. ఐదేళ్లు పూడిక తీయకపోవడంతో రైతులకు అన్యాయం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంతో పులిచింతల ఎండిపోయిందని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 40 టీఎంసీలు ఉండాల్సిన చోట అర టీఎంసీ కూడా నీటి నిల్వ లేదని చెప్పారు. చివరి ఎకరాకు నీళ్లిచ్చే వరకు తమ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వివరించారు.

